బెంగాల్ హిందువుల కష్టాలు గట్టెక్కినట్లేనా..?

అరాచకాలు ఆగిపోయేనా..?

> "పశ్చిమబెంగాల్ అసెంబ్లీ ఎన్నికల సమయంలో 2,40,000 అక్షరాల రెండు లక్షల నలభై వేల మంది ప్రజల రక్షణకై ఉండగా ఈసారి రక్తపాతం లేకుండా ఒక్క హత్య కూడా జరగకుండా.., ఎన్నికలు సజావుగా జరిగాయి . మరి అక్కడి హిందువుల యొక్క రోజువారీ జీవితంలో రక్షణ ఎవరు కల్పిస్తారు...? కనీసం రక్షక బలగాలు వచ్చే వరకైనా తమను తాము రక్షించుకోగలగలరా..??

గత ఎన్నికల సమయంలో ప్రత్యక్ష సంఘటన:

నేను జార్ఖండ్ లో ఉన్న 2021వ సం. మార్చి 27న ప్రారంభమైన అసెంబ్లీ ఎన్నికలు ఎనిమిది విడతల్లో పూర్తి అవ్వగా...., మే రెండవ తేదీ ఎన్నికల ఫలితాలు వచ్చాయి.... ఆ రాత్రి నుండే హిందువులపై దాడులు మొదలయ్యాయి, మూడో తేదీ ఉదయం నుండి రాత్రి వరకు పురోలియా జిల్లా బోర్డర్ దాటి సుమారు 2000 మంది భయభ్రాంతులైన సామాన్య హిందువులు, కొందరు ప్రజాప్రతినిధులు ప్రాణ భయంతో కేవలం 50 కిలోమీటర్ల దూరంలోనే ఉన్న ఝార్ఖండ్ రాష్ట్రం 'చాన్దీల్' అనే గ్రామం దాటి రాంచీ పట్టణానికి వచ్చారు, నాలుగో తేదీ పత్రికల్లో అప్పుడే పశ్చిమ బెంగాల్లో 11మంది హత్య గావించబడ్డారని వార్త చదివాను, వెనువెంటనే.., వచ్చిన ఈ రెండువేల మందికి భోజన సదుపాయాలు కల్పించాలనే సూచన కూడా వచ్చింది.... ముఖ్యమైన కార్యకర్తలు వెళ్లి ఒక విశాలమైన పాఠశాల ఆవరణలో భోజనాలు ఏర్పాట్లు చేశారు... పారిపోయి కుటుంబాలతో సహా ఇల్లు వాకిలి పొలాలు పశువులు అన్నింటిని వదిలి వచ్చిన వీరికి (పైన ఉదాహరించిన 2000 మందికి) మరి కొంతమంది కలిశారు..., వారి వారి గ్రామాల్లో పరిస్థితులు చక్కబడ్డాయని విశ్వాసం కుదిరిన వారు కొద్దిరోజులు ఉండి వెళ్ళిపోతున్నారు... వీరిలో ఎక్కువ మంది కనీసం నెల రోజులకు పైగా అక్కడే ఉన్నారు.. తిరిగి వెళ్ళిపోవాలంటే ఏమవుతుందోనని భయం .... జార్ఖండ్ కి వచ్చినట్టే వేలాది హిందువులు పొరుగున ఉన్న అస్సాం, బీహార్ రాష్ట్రాలలోకి కూడా వచ్చారు... అక్కడి కార్యకర్తలు, ప్రజలు వారికి కొన్ని వారాలపాటు ఆశ్రయం కల్పించారు.

వివిధ నివేదికలు ఏమన్నాయి:

2021 పశ్చిమ బెంగాల్ ఎన్నికల తర్వాత జరిగిన హింసలో మరణించిన వారి సంఖ్యపై వేర్వేరు నివేదికలు ఉన్నాయి:

★ 1. జాతీయ మానవ హక్కుల కమిషన్ (NHRC) నివేదిక జూలై 2021★

★ మొత్తం మరణాలు★: 50+ మందికి పైగా

NHRC ప్రకారం పోలీసులు అధికారికంగా 29 హత్యలు అని చెప్పారు, కానీ స్వతంత్రులు లెక్కల్లో 52 అనీ 170 హత్యలు అనీ ఉన్నాయి.

అత్యాచారాలు, ఆస్తుల విధ్వంసం కూడా భారీగా జరిగాయని పేర్కొన్నారు.

★ 2. 'కాల్ ఫర్ జస్టిస్' సివిల్ సొసైటీ గ్రూప్ నివేదిక★

మాజీ చీఫ్ జస్టిస్ ప్రమోద్ కోహ్లీ నేతృత్వంలోని బృందం

★ సమాచారం అందిన మేరకు మొత్తం మరణాలు★: 25 మంది

★ 15,000 హింసాత్మక ఘటనలు జరిగినట్లు ఫిర్యాదు లందాయి.★ (ధైర్యం చేసి ఫిర్యాదు చేసిన వారే., ఫిర్యాదు చేయని వారి సంఖ్య కనీసం మూడింతలు ఉంటుందని సమాచారం)

7,000 మంది మహిళలపై లైంగిక దాడులు జరిగాయని నివేదించింది

16 జిల్లాలు ప్రభావితం అయ్యాయి

★ 3. మీడియా రిపోర్టులు మే 2021★

Times of India ప్రకారం: మే 4, 2021 నాటికి 11 మంది హత్యకు గురయ్యారు

★ హిందువుల సంఖ్య ఎంత?★

అధికారిక నివేదికలు మతాల వారీగా విడిగా లెక్కలు ఇవ్వలేదు. అయితే:

మరణించిన వారిలో ఎక్కువ మంది BJP కార్యకర్తలు & మద్దతుదారులు హిందువులే★.

NHRC నివేదిక "ప్రతిపక్ష మద్దతుదారులను టార్గెట్ చేశారు" అని పేర్కొంది

'కాల్ ఫర్ జస్టిస్' నివేదిక హింస "ప్రీమెడిటేటెడ్, ఆర్గనైజ్డ్" అని, రాజకీయ ప్రత్యర్థులను నిశ్శబ్దం చేయడానికే అని తెలిపింది

CBI ఈ హత్య కేసులను విచారిస్తోంది. చాలా కేసులు ఇంకా కోర్టులో ఉన్నాయి.

ఇక.....

2023 జూన్ 8వ తేదీ జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికలు అనంతరం 13వ తేదీ కల్లా 57 మంది చనిపోయినట్లు ప్రకటన వెల్లడించింది... తీవ్రంగా గాయపడిన 400 మంది చికిత్స పొందుతున్నారని తెలిపారు. గెలిచిన బిజెపి అభ్యర్థి కూచ్ బీహార్ కు చెందిన బర్మన్ కూడా హత్య గర్వించబడ్డారు. ముర్షిదాబాద్, కూచ్ బెహార్, మాల్దా, దక్షిణ 24 పరగణాల జిల్లాల్లో హింస ఎక్కువగా జరిగింది.

ఎన్నికల రోజు హింస (జూలై 8) పోలింగ్ రోజున బ్యాలెట్ బాక్సుల ధ్వంసం, బూత్ క్యాప్చరింగ్, బాంబు దాడులు, కాల్పులు జరిగాయి. ఆ ఒక్కరోజే సుమారు 12 నుండి 18 మంది వరకు మరణించారు. ఆటవిక రాజ్యాన్ని తలపింపజేసింది.

బెంగాల్ లో హిందువులే టార్గెట్... ఎప్పటినుండి.??

*బెంగాల్ మీదికి మొట్టమొదట ఆక్రమణ చేసిన ముస్లిం ముహమ్మద్ బఖ్తియార్ ఖిల్జీ. ఘురిద్ వంశానికి చెందిన టర్కిష్ సైన్యాధిపతి.

(1202 లేదా 1204/1205 ఎప్పుడు జరిగిందనే విషయం లోచరిత్రకారుల మధ్య తేదీపై భిన్నాభిప్రాయాలు ఉన్నాయి.)

కొన్ని ఆధారాల ప్రకారం 10 మే 1205 న నదియా ఆక్రమణ జరిగింది

ఖిల్జీ కేవలం *1819 మంది అశ్విక దళంతో రాజధాని నదియా/నబద్వీప్‌పై దాడి చేశాడు

అప్పటి సేన రాజు *లక్ష్మణ సేనుడు* 80 ఏళ్ల వృద్ధుడు. దాడి సమయంలో తూర్పు బెంగాల్‌కు పారిపోయాడు

ఖిల్జీ *లఖ్నౌతి*లో తన రాజ్యాన్ని స్థాపించాడు

ఇది బెంగాల్‌లో ఇస్లామీకరణకు నాంది పలికింది

అయితే ఖిల్జీ మొత్తం బెంగాల్‌ను ఆక్రమించలేకపోయాడు కానీ హిందువులను మతం మార్చడం ద్వారా ఇస్లామీకరణం మొదలు పెట్టాడు.

ఆ తర్వాత కూడా చాలా కాలం హిందూ రాజులు బెంగాల్‌లోని పెద్ద భాగాలను పాలించారు

..... దీనికి ముందు సాధారణ శకం 712వ సంవత్సరంలోనే ఇంకా అంతకుముందే సింధు ప్రాంతంలో ఆక్రమణలు జరిగినప్పటికీ..., బెంగాల్‌పై... ఇదే మొదటి ముస్లిం ఆక్రమణగా చరిత్రలో నమోదైంది.

ఇంగ్లాండ్ క్రైస్తవుల ఆక్రమణ:

బెంగాల్‌ను ఆక్రమించిన మొదటి ఆంగ్లేయ క్రైస్తవులు రాబర్ట్ క్లైవ్ (Robert Clive) నేతృత్వంలోని బ్రిటిష్ ఈస్ట్ ఇండియా కంపెనీ దళాలు 1757 జూన్ 23న జరిగిన ప్లాసీ యుద్ధం (Battle of Plassey) ద్వారా వారు బెంగాల్‌పై ఆధిపత్యాన్ని ప్రారంభించారు. రాబర్ట్ క్లైవ్ బెంగాల్ నవాబ్ సిరాజుద్దౌలా (SirajudDaulah) ను ఓడించి ఈ విజయాన్ని సాధించారు. అనంతరం, 1764లోని బక్సర్ యుద్ధం తర్వాత బ్రిటిష్ వారు బెంగాల్‌పై పూర్తి నియంత్రణను సాధించారు. ఆంగ్లేయ క్రైస్తవ దోపిడిదారుల కారణంగా చారిత్రక ఆధారాల ప్రకారం, 1770 సం. లో కృత్రిమంగా సృష్టించబడిన బెంగాల్ కరువు (అనేకమార్లు యుద్ధపన్ను (WarTax). పేరుతో విత్తనాలను కూడా లాక్కుని పోయిన కారణంగా సుమారు కోటి (10 మిలియన్ల) మంది మరణించారని చారిత్రక రికార్డులు చెబుతున్నాయి. అదే కాక ప్రపంచ యుద్ధ సమయంలో భయంకరమైన 1943 నాటి కరువులో 30 లక్షల మంది వరకు చనిపోయారు. ఆహార పదార్థాలను వారి దేశాలకు తరలించుకుపోయిన కారణం. (ఇవన్నీ ప్రభుత్వం లెక్కలే) ఏమైనప్పటికీ ఖిల్జీ దండయాత్ర నుండి ఆంగ్లేయుల దండయాత్ర నుండి ఇప్పటివరకు హిందువుల పైన వివిధ పద్ధతుల ద్వారా అంతులేని అత్యాచారాలు జరుగుతూనే ఉన్నాయి. దేశ విభజన జరిగి బెంగాల్ విభజనయ్యి బంగ్లాదేశ్ గా మారినా భూభాగంలో హిందువుల సంఖ్య ....., 1901 లో ఇప్పటి బంగ్లాదేశ్ ప్రాంతంలో 33% ఉన్న హిందువుల సంఖ్య 123 ఏళ్లలో 33% నుండి 7.95% పడిపోయింది కేవలం 1971 సంవత్సరం యుద్ధం తర్వాత 20 లక్షల మంది ఆచూకీ తెలియలేదు.

అత్యాచారాలు ఆగిపోయినట్లేనా

2026 మే 4వ తేదీ ఎన్నికల ఫలితాలు శ్రీరామభక్తులు సమర్థించిన పార్టీ విజయకేతనాన్ని ఎగిరేసింది... రామ భక్తులు అని ఎందుకు అంటున్నానంటే గత పది సంవత్సరాలుగా పశ్చిమ బెంగాల్లోని ప్రతి గ్రామంలో శ్రీరామ నవమి ఉత్సవాలు ఘనంగా నిర్వహించి శోభాయాత్ర నిర్వహించడం... హైందవులలో చైతన్యం రావడం.... మరొకవైపు అయోధ్యలో శ్రీరామచంద్రుని గుడి నిర్మించబడడం... మరొక విషయమేమిటంటే బంగాలి భాషలో ఇప్పటికీ అత్యధికంగా రామభక్తులు వ్రాసిన వివిధ "రామాయణాలు" అధికం. ఆ ప్రభావం ప్రజల నరాల్లో ఉంది..... "ఆ శ్రీరామచంద్రుడే తన ఆప్తులైన బజరంగులను పంపించి అక్కడి ప్రజలను రక్షించుకున్నాడు".

పశ్చిమ బెంగాల్ ఎన్నికల్లో మోహరించిన పోలీసు/రక్షణ బలగాల సంఖ్య:

2026 అసెంబ్లీ ఎన్నికల్లో ఇది రికార్డు, మొత్తం బలగాలు: 2.4 లక్షల మంది సిబ్బంది*

CAPF కంపెనీలు: *2,550 కంపెనీలు* అంటే *2.4 లక్షల మంది* సెంట్రల్ ఆర్మ్డ్ పోలీస్ ఫోర్సెస్ సిబ్బంది, 2021 అసెంబ్లీ ఎన్నికల కంటే రెట్టింపు కంటే ఎక్కువ*

2024 లోక్‌సభ ఎన్నికల్లో 900 కంపెనీలు మాత్రమే ఒకే రాష్ట్రంలో ఎన్నికల కోసం ఇంత పెద్ద మోహరింపు ఇదే మొదటిసారి.

2023 పంచాయతీ ఎన్నికలు

CAPF కంపెనీలు: 822 కంపెనీలు కోర్టు ఆదేశించింది, కానీ పోలింగ్ రోజు నాటికి *649 కంపెనీలు* మాత్రమే వచ్చాయి.

సమస్య: 61,636 పోలింగ్ బూత్‌లు ఉండగా, CAPF బలగాలను *కేవలం 15,000 బూత్‌లలో ఉన్నారు, మిగిలిన చోట్ల బలగాలు లేకపోవడంతో 12 15 మంది చనిపోయారు, మొత్తం 4857 మంది మరణించారు.

2026లో ఒక్క మరణం కూడా లేకుండా "డెత్‌ఫ్రీ ఎన్నికలు" జరిగాయి. (రికార్డు ప్రకారం 2021లో 58 మంది, 2023 పంచాయతీలో 50 మంది చనిపోయారు.) అందుకే ఈసారి రికార్డు స్థాయిలో బలగాలను మోహరించారు.

హిందువులను ఎవరు కాపాడాలి..??

ప్రతిరోజు రక్షకభటులు, ఎంట్రీ బలగాలు పారా మిలిటరీ బలగాలు ఉండి హిందువులను కాపాడగలరా..? వీరు వచ్చే వరకైనా హిందువులు తమను తాము రక్షించుకోవడానికి

హిందువులందరు సంఘటితంగా., కలిసికట్టుగా ఉండాలి, తమ సంఖ్యను పెంచుకోవాలి ..., లేకపోతే ఎప్పటి వలెనే అవమానాలు, అత్యాచారాలు జరుగుతునే ఉంటాయి." బెంగాల్ హిందూ ప్రజలను చూసి అర్థం చేసుకోవాలి.. సంఘటిత శక్తియే మన జాతికి శ్రీరామరక్ష: దేశవ్యాప్తంగా హిందువులు ఐక్యం కావాలి అన్యాయాలను ఎదుర్కోవాలి.

ఆకారపు కేశవరాజు
మైసూర్, కర్నాటక.

స్వామినాథన్ కమిషన్ సిఫారసులను

బుట్టదాఖలు చేసిన కేంద్ర ప్రభుత్వం

▸▸ మొదటిపేజీ తరువాయి

ఈ పెంపు రైతులకు ఏమాత్రం ఉపశమనం కలిగించదని పేర్కొన్నారు. "రైతు వెన్నెముకతో దేశ ఆర్థిక వ్యవస్థ నడుస్తుంటే, వరి MSPలో ₹72 పెంపుతో రైతులను ఊరడించాలనుకోవడం కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనం" అని మంత్రి వ్యాఖ్యానించారు.

మొక్కజొన్న MSP – రైతుల పట్ల కపట ప్రేమకు నిదర్శనం

మొక్కజొన్న MSPను క్వింటాల్‌కు ₹2,410గా నిర్ణయించి కేవలం ₹10 మాత్రమే పెంచారని మంత్రి తీవ్రంగా విమర్శించారు. ఇది 0.4 శాతం పెరుగుదల మాత్రమేనని, ఇంత స్వల్ప పెంపును రైతు అనుకూల నిర్ణయంగా ప్రచారం చేయడం కేంద్ర ప్రభుత్వ కపట ప్రేమకు పరాకాష్ట అని అన్నారు. "రైతులకు పదిరూపాయలు ఇచ్చి వందల రూపాయల ప్రచారం చేసుకోవడం కేంద్ర ప్రభుత్వానికి అలవాటైపోయింది" అని మంత్రి ఘాటుగా విమర్శించారు.

కందిపప్పు MSP – రైతు వ్యయాలకు సరిపోని పెంపు

కందిపప్పు MSPను క్వింటాల్‌కు ₹8,450గా నిర్ణయించి ₹450 పెంచినప్పటికీ, పప్పుధాన్యాల సాగులో పెరుగుతున్న పెట్టుబడి వ్యయాలు, తెగుళ్ల ముప్పు, మార్కెట్ అనిశ్చితి దృష్ట్యా ఇది తగిన పెంపు కాదని మంత్రి అభిప్రాయపడ్డారు.

పత్తి MSP – తెలంగాణ రైతులకు పూర్తిస్థాయి న్యాయం కాలేదు

తెలంగాణలో ప్రధాన వాణిజ్య పంట అయిన పత్తికి MSPను క్వింటాల్‌కు ₹8,267గా నిర్ణయించారు. ₹557 పెంపు జరిగినప్పటికీ, పత్తి సాగులో ఎకరాకు అయ్యే భారీ పెట్టుబడి, కూలీల కొరత, పురుగుమందుల వ్యయం, దిగుబడి అనిశ్చితి దృష్ట్యా రైతులకు ఇది సరిపోదని మంత్రి తెలిపారు.

వేరుశెనగ, సోయాబీన్ MSPలు కూడా నిరాశాజనకం

వేరుశెనగ MSPను ₹7,517గా నిర్ణయించి కేవలం 3.5 శాతం పెంచడం, సోయాబీన్ MSPను ₹5,708గా నిర్ణయించి 7.1 శాతం పెంచడం కూడా రైతుల ఆశించిన స్థాయిలో లేవని మంత్రి పేర్కొన్నారు.

MSPల పేరుతో ప్రచారం – రైతుల చేతికి మాత్రం తక్కువ లాభం

కేంద్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం MSPలను పెంచుతున్నామని ప్రచారం చేసుకుంటున్నప్పటికీ, రైతుల నిజమైన ఆదాయంలో పెరుగుదల కనిపించడం లేదని మంత్రి అన్నారు. ఒకవైపు ఉత్పత్తి వ్యయాలు రెట్టింపవుతుండగా, మరోవైపు MSP పెంపులు నామమాత్రంగా ఉండటం రైతులకు తీవ్ర అన్యాయం అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

స్వామినాథన్ కమిషన్ అమలు ఎక్కడ?

ఎన్నికల సమయంలో స్వామినాథన్ కమిషన్ సిఫారసులను అమలు చేస్తామని హామీ ఇచ్చిన కేంద్ర ప్రభుత్వం, అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీలను గాలికొదిలేసిందని మంత్రి విమర్శించారు.

రైతుల ఆదాయ భద్రత కోసం MSPలను 30–40 శాతం పెంచాలి

ప్రస్తుత పరిస్థితుల్లో రైతులకు నిజమైన గిట్టుబాటు ధరలు కల్పించాలంటే MSPలను కనీసం 30-40 శాతం వరకు పెంచాల్సిన అవసరం ఉందని మంత్రి స్పష్టం చేశారు. సంపూర్ణ ఉత్పత్తి వ్యయాల ఆధారంగా MSPలు నిర్ణయించి, రైతులకు చట్టబద్ధమైన ధర హామీ కల్పించాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందన్నారు.

కనీసం 75 శాతం పంటను కేంద్రం కొనుగోలు చేయాలి

అంతేకాకుండా, కేంద్ర ప్రభుత్వం ప్రకటించే కనీస మద్దతు ధరలు (MSP) కేవలం కాగితాలకే పరిమితం కాకుండా, ఆ ధరలకే ఆయా పంటలను కేంద్ర ప్రభుత్వమే నేరుగా కొనుగోలు చేసేలా తక్షణ చర్యలు చేపట్టాలని మంత్రి శ్రీ తుమ్మల నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. ప్రస్తుతం అనుసరిస్తున్నట్లుగా ఎకరానికి నిర్దిష్ట శాతం మాత్రమే కొనుగోలు చేస్తామని చెప్పడం రైతుల పట్ల అన్యాయమని ఆయన పేర్కొన్నారు. రైతు ఎంత కష్టపడి పండించిన పంటకు కనీసం 75 శాతం మేర కేంద్ర ప్రభుత్వం హామీతో కొనుగోలు చేయాలని స్పష్టం చేశారు. MSP ప్రకటించి కొనుగోలు బాధ్యత నుంచి తప్పించుకోవడం రైతులను మోసం చేయడమేనని మంత్రి విమర్శించారు.

మొక్కజొన్న, జొన్నలను PSS పరిధిలోకి తీసుకురావాలి

ప్రత్యేకంగా తెలంగాణలో విస్తృతంగా సాగు చేస్తున్న మొక్కజొన్న, జొన్న పంటలను కేంద్ర ప్రభుత్వ ధర మద్దతు పథకం (Price Support Scheme PSS) పరిధిలోకి తీసుకువచ్చి, MSP ధరకు కొనుగోలు చేయాలని మంత్రి డిమాండ్ చేశారు. ఈ పంటలను PSSలో చేర్చకపోవడం వల్ల రైతులు మార్కెట్‌లో దళారుల దయాదాక్షిణ్యాలపై ఆధారపడాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం కొనుగోలు చేయని పంటలను రైతు శ్రేయస్సే పరమావధిగా పనిచేస్తున్న తెలంగాణ ప్రభుత్వం ముందుకొచ్చి కొనుగోలు చేస్తోందని మంత్రి తెలిపారు. మొక్కజొన్న, జొన్న పంటలను కూడా మద్దతు ధరకు సేకరించి రైతులకు ఆర్థిక భరోసా కల్పిస్తున్నామని చెప్పారు. ఈ కొనుగోళ్ల ద్వారా రైతులకు గిట్టుబాటు ధరలు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం సుమారు ₹4,000 కోట్ల అదనపు భారం భరిస్తోందని ఆయన వెల్లడించారు. "MSP ప్రకటించడం ఒక్కటే రైతుకు మేలు కాదు. ఆ ధరకు పంటను కొనుగోలు చేసినప్పుడే MSPకు అసలు అర్థం ఉంటుంది. లేకపోతే అది రైతులను మభ్యపెట్టే ప్రకటనగానే మిగిలిపోతుంది" అని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పష్టం చేశారు.